నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

మంగళవారం 19 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 19, 2023
NALGONDA
పేజీలు : 8
PAGES



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి, చిత్రంలో జడ్పీచైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెల్యేలు వీరేశం, జయవీర్, బీఎల్ఆర్, కలెక్టర్ కర్ణన్

# ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం

## అధికారులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- 6 గ్యారెంటీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలి
- ప్రజల ఆశలను వమ్ము చేయం
- సీఎంతో మాట్లాడి జిల్లా అభివృద్ధికి నిధులు తెస్తా
- జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి
- హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

3లో..

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న ఆకాంక్షలను నెరవేరుస్తామని రాష్ట్ర ఆర్అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు అందరం కలిసి చిత్తశుద్ధితో కృషి చేద్దామని కోరారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కోమటిరెడ్డి తొలిసారిగా సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్‌లో జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

*– నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ)*



సూర్యాపేటలో టాస్క్‌ను సందర్శించి యువతతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# లక్ష్యం సాధించే వరకూ విశ్రమించొద్దు

- ప్రయత్నం చేయకుండా ఏదీ రాదు
- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ సందర్శన
- శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన యువతకు అభినందనలు

7లో..

అనుకున్న లక్ష్యం చేరే వరకూ యువత విశ్రమించొద్దని, ప్రయత్నం చేయకుండా ఏదీ సొంతం కాదని ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలో తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్‌ను ఆయన సోమవారం సందర్శించారు. ఐటీ హబ్‌లో ఉద్యోగాల ఎంపిక కోసం శిక్షణ పొందుతున్న 500 మంది యువతీ యువకులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజీ లేకుండా చేసే కృషితో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సూచించారు. టాస్క్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులందరి ప్రయత్నం సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. అనంతరం టాస్క్‌లో శిక్షణ పొంది ఏడాదికి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించిన యువతను అభినందించారు.

*– సూర్యాపేట టౌన్, డిసెంబర్ 18*

## కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల ఇన్‌చార్జిల నియామకం

రానున్న లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా సోమవారం ఉమ్మడి జిల్లా పరిధిలోని రెండు లోక్‌సభ స్థానాలకు ఎన్నికల ఇన్‌చార్జిలను నియమించింది. నల్లగొండ లోక్‌సభ స్థానానికి ఇప్పటివరకు ప్రాతినిధ్యం వహించిన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, భువనగిరి లోక్‌సభ స్థానానికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఇన్‌చార్జిలుగా ఆ పార్టీ ప్రకటించింది. ఎన్నికల్లో ఆయా లోక్‌సభ స్థానాల పరిధిలోని ఎమ్మెల్యేలను, పార్టీ నేతలను సమన్వయం చేస్తూ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యంగా కనిపిస్తున్నది.

*– నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ)*

## రాష్ట్రపతి పర్యటనకు భారీ బందోబస్తు

- హెలిప్యాడ్, ఇతర స్థలాలను పరిశీలించిన కలెక్టర్ హనుమంతు జెండగే
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు

8లో..

# 23న ముక్కోటి ఏకాదశి

- గుట్టలో ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు
- వైభవంగా కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

8లో..



వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరి గుట్ట ఉత్తర రాజగోపురం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ అధికారులు

ఈ నెల 23న ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కోసం ఉత్తర రాజగోపురం ముందు గల మాఢ వీధుల్లో తాత్కాలిక గ్రిల్స్ బిగించనున్నారు. ఇందుకోసం సోమవారం ఏర్పాట్లను ఆలయ అధికారులు పరిశీలించారు. భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నందున ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించనున్నారు. ఆలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆండాళ్ అమ్మవారిని దివ్య మనోహరంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

*– యాదగిరిగుట్ట, డిసెంబర్18*

# ఆయకట్టులో మెట్ట పంటలు

- నాగార్జున సాగర్ జలాశయంలో నీళ్లు లేక తగ్గిన వరి
- వజీరాబాద్ మేజర్ కింద పచ్చజొన్న, పెసర, మినుము సాగు
- భూగర్భజలంతో ఊరటనిస్తున్న చెరువులు, బోర్లు..

మధ్య పేజీల్లో..



దామరచర్ల మండలం తెట్టకుంట పరిధిలో పచ్చజొన్న సాగు